## రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు

# అందుబాటులో ఉంటాయి

- సోమ గురువారాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు
- మున్సిపాలిటీ కార్యాలయాలలో ఈ సేవలు అందుబాటులో
- ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వనపర్తి ఫిబ్రవరి 05 నవభూమి** :జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. సోమ గురువారాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాలలో ఈ సేవలు



అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఏఆర్ కానిస్టేబుల్ డి.రవికుమార్‌పై

# సస్పెన్షన్ వేటు

**వనపర్తి ఫిబ్రవరి 05 నవభూమి** వనపర్తి జిల్లా సాయుధ దళ కార్యాలయం (ఆర్మ్డ్ రిజర్వ్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్ డి.రవికుమార్, పిసి నెంబర్-2985 పై సస్పెన్షన్ వేటు పడింది.కానిస్టేబుల్ రవికుమార్ పై పెబ్బేరు పోలీస్టేషన్ లో ఒకటే రోజు మూడు (3) క్రిమినల్ కేసులు నమోదు అయినందున నిర్లక్ష్యంగా మరియు దుష్ప్రవర్తనతో వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏ ఆర్ కానిస్టేబుల్ రవికుమార్ క్రమశిక్షణకు మారుపేరు కలిగిన పోలీసు శాఖలో పనిచేస్తూ మూడు క్రిమినల్ కేసులలో పాల్గొనడం ద్వార పెబ్బేరు పోలీస్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఇట్టి విషయాన్ని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఉన్నత అధికారులకు తెలియజేశారు. ఈ వ్యవహారంపై కొత్తకోట సిఐ రాంబాబు ను విచారణ అధికారిగా నియమించారు. వనపర్తి జిల్లా ఎస్పీ కి విచారణ నివేదికను అందజేశారు. కొత్తకోట సీఐ నివేదిక ఆధారంగా పోలీసు క్రమశిక్షణ చర్యలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైనందున జిల్లా ఎస్పీ డి.రవికుమార్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలో విదుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా, దుష్ప్రవర్తనతో వ్యవహరిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.


వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలి





# నవభూమి పాలమూరు

అనుబంధం

06 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## జిల్లాలోని ఈవీఎంల గోదాము పట్టిష్టమైన

# భద్రత నడుమ ఉంది

- ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉంది
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిమండలానికి ఒక మోడల్ ఇందిరమ్మఇల్లునిర్మాణం చేయాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ఫిబ్రవరి 05 నవభూమి** వనపర్తి జిల్లాలోని ఈవీఎంల గోదాము పట్టిష్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరును పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన:రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా.. హౌసింగ్ డిఈ బదులిస్తూ 23ఌ20 విస్తీర్ణంలో, రూ. 5 లక్షల వ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# సైన్స్ ఫేర్ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలు

### వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని










**వనపర్తి ఫిబ్రవరి 05నవభూమి :**సైన్స్ ఫేర్ విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ మూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫేర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు. చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పెబ్బేరు ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

### మాజీ కౌన్సిలర్ మంద అక్కమ్మ

**పెబ్బేరు ఫిబ్రవరి05 (నవభూమి):** పెబ్బేరు పట్టణ మాజీ కౌన్సిలర్ సామాజిక కార్యకర్త అక్కమ్మ మనవరాలు పుట్టినరోజు సందర్భంగా ఆమె ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సావిత్రిబాయి పూలే ఫోటో ఉన్న 66 పరీక్ష ప్యాడ్లు,పంపిణీ చేశారు. విద్యార్థిని,విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అక్కమ్మ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి

# ఉన్నత ఉద్యోగాలను సాధించాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్











**వనపర్తి ఫిబ్రవరి 05 నవభూమి:** విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు.బుధవారం వనపర్తి జిల్లా పట్టణంలోని వున్న చాణక్య స్కూల్ యాజమాన్యం విన్నపం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి, విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడంతో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను,వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని, విద్యార్థిగా ఎదిగే క్రమంలో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టులలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుందని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు.ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాని అన్నారు. హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు. రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ ని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు. విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చెన్నమ్మ తామస్, చాణక్య స్కూల్ ప్రిన్సిపాల్ సాజుపాల్, చాణక్య స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, 500 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గంధం ఉత్తమ్ కుమార్

# కాలనీ వాసుల ఆధ్వర్యంలో సన్మానం

**పెబ్బేరు ఫిబ్రవరి 5 నవభూమి :** గత నెలలో జరిగిన ఉత్తరప్రదేశ్లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఛాంపియన్స్ గా నిలిచినందుకు తెలంగాణ జట్టు లోని క్రికెట్ ప్లేయర్స్ కు కమలాకర్ సార్ మోడల్ స్కూల్ పిడి శంకర్ క్రికెట్ ఆకడామీ కోచ్ శంకర్ మనోహర్ కు అందరికీ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. మాజీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులకు కాలనీ వాసులకు అందరికీ శంకర్ క్రికెటర్ అకాడమీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు, ఈ సందర్భంగా శంకర్ క్రికెట్ అకాడమీ కోచ్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ ప్రజలు మాటల్లో చెప్పలేనివి ప్రోత్సహం ఇస్తునందుకు మకు ఎంతో దైర్యని ఇస్తుంది అన్నారు. పిడి కమలాకర్ మాట్లాడుతూ పెబ్బేరులో శంకర్ క్రికెట్ అకాడమీ అంటే ఒక్క శక్తి ఉంది, అకాడమీలో ఆడి గెలవడం ఒక్క ఎత్తు అయితే శంకర్ క్రికెట్ అకాడమీ ప్లేయర్స్ డిస్ప్లేన్ ఉండడం కూడా అంతే ముఖ్యం. ఉత్తరప్రదేశ్ లోని ఛాంపియన్ పోటీలో ఆ ఘనత కేవలం శంకర్ క్రికెట్ అకాడమీకి మాత్రమే దక్కింది. చాలా అంటే చాలా డిసిప్లేన్ గా ప్లేయర్స్ ఉన్నారు, ఉత్తర ప్రదేశ్ లోని క్రికెట్ పోటీ తెలంగాణ అండర్ 10, 15 ఛాంపియన్లుగా నిలిచినందుకు నాకు చాలా గర్వంగా ఉంది ఈ విజయం శంకర్ క్రికెట్ అకాడమీకి అంకితం చేస్తున్నారు, నా సర్వీస్ లో గుర్తుండిపోయే విజయం. శంకర్ క్రికెట్ అకాడమీలో ఎలాంటి లాభాన్ని ఆశించకుండా పెబ్బేరు పట్టణ కేంద్రంలో క్రికెట్ అకాడమీని నడుపుతున్న శంకర్'కు అభినందనలు తెలియజేస్తున్నాను అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు అంబేద్కర్ యూత్, జంపల్లి కురుమయ్య, గంధం ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఆర్ కానిస్టేబుల్ డి.రవికుమార్‌పై సస్పెన్షన్ వేటు

## పోలీసు శాఖలో విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా, దుష్ప్రవర్తనతో వ్యవహరిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి పిబ్రవరి 05నవభూమి** వనపర్తి జిల్లా సాయుధ దళ కార్యాలయం (ఆర్మ్డ్ రిజర్వ్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్ డి.రవికుమార్, పిసి నెంబర్-2985 పై సస్పెన్షన్ వేటు పడింది.కానిస్టేబుల్ రవికుమార్ పై పెబ్బేరు పోలీస్టేషన్ లో ఒకటే రోజు మూడు (3) క్రిమినల్ కేసులు నమోదు అయినందున నిర్లక్ష్యంగా మరియు దుష్ప్రవర్తనతో వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏ ఆర్ కానిస్టేబుల్ రవికుమార్ క్రమశిక్షణకు మారుపేరు కలిగిన పోలీసు శాఖలో పనిచేస్తూ మూడు క్రిమినల్ కేసులలో పాల్గొనడం ద్వార పెబ్బేరు పోలీస్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఇట్టి విషయాన్ని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఉన్నత అధికారులకు తెలియజేశారు. ఈ వ్యవహారంపై కొత్తకోట సిఐ రాంబాబు ను విచారణ అధికారిగా నియమించారు. వనపర్తి జిల్లా ఎస్పీ కి విచారణ నివేదికను అందజేశారు. కొత్తకోట సీఐ నివేదిక ఆధారంగా పోలీసు క్రమశిక్షణ చర్యలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైనందున జిల్లా ఎస్పీ డి.రవికుమార్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలో విదుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా, దుష్ప్రవర్తనతో వ్యవహరిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# శివ స్వాములకు టేకు చెక్కతో చేసిన మెట్లను దీపపు కుందులను అందజేసిన,,

## బిఆర్ఎస్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్



**వీపనగండ్ల ఫిబ్రవరి 6 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో శివ స్వాములు దీక్ష సమయంలో మెట్ల పూజకు కావలసిన సామాగ్రి లేకపోవడంతో వీపనగండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు శివ భక్తుడు ముంత మల్లయ్య యాదవ్ లక్ష్మి దంపతులు టేక చెక్కతో చేసిన మెట్లను దీపపు కుందులను వితరణగా అందజేశారు. వీపనగండ్ల శివాలయంలో ప్రతి ఏటా శివ స్వాములు ఘనంగా మెట్ల పూజలు నిర్వహించడం జరుగుతుంది. మెట్ల పూజ నిర్వహించడానికి కావలసిన సామాగ్రి లేకపోవడంతో శివ స్వాములకు బిఆర్ఎస్ నాయకుడు ముంత మల్లయ్య యాదవ్ దృష్టికి తీసుకవెళ్లడంతో శివ స్వాముల కోరిక మేరకు దాతగా ముందుకు వచ్చి టేకు చెక్కతో చేసిన మెట్లను దీపపు కుందులను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు పాల్గొన్నారు.

# కల్వకుర్తి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్వత్ సదస్సు

**కల్వకుర్తి,జనవరి05, నవభూమి:-**కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత విద్వత్ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్వత్ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో 400 మంది పాల్గొన్నారు.క్షేత్ర అధికారులు శ్రీ చామర్తి ఉమామహేశ్వరరావు,రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు రావుల సూర్యనారాయణ రావు, దక్షిణ మధ్య క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ మరియు యుగంధర్ రెడ్డి, దక్షిణ మధ్య క్షేత్ర విద్యా పరిషత్ కన్వీనర్, తెలంగాణ విద్వత్ పరిషత్ కన్వీనర్ శ్రీ అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కందూరు బాలరాజు,జిల్లా సహకారదర్శి శ్రీ సరస్వతి శిశు మందిర్ కల్వకుర్తి విద్వత్ పరిషత్ కన్వీనర్ కసిరెడ్డి నర్సిరెడ్డి,సరస్వతి శిశు మందిర్ కల్వకుర్తి పాఠశాల కార్యదర్శి సాధు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శన
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి ఫిబ్రవరి 05 నవభూమి:** జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తున్నారు, వారికి ఏ విధమైన ధర లభిస్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని బదులిచారు. అంతేకాకుండా తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకర్గ నిరుద్యోగ యువతకు

# ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

- టాస్క్ -సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**కల్వకుర్తి,ఫిబ్రవరి 5, నవభూమి:-** కల్వకుర్తి నియోజకవర్గంలో త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనను కృషి చేస్తున్నాం.ప్రముఖ ఫక్సకన్ కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగాటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూప్రక్రియల కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ ఫాక్సకన్ కంపెనీ లో ఉంద్యోగ అవకాశాలు పొందడం జరిగింది.ఈ సందర్భంగాటాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూనియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేమి సర్వే? బీసీలను తాగించడం కోసమా?



**పెబ్బేరు ఫిబ్రవరి 5 నవభూమి:** ఇదేమి సర్వే,!? బీసీలను తగ్గించడానికే సర్వే చేసినట్లుంది, బీసీల చెవుల్లో క్యాబేజి పువ్వు పెట్టినట్లుంది. ఉన్నత కులాల ప్రజలు ఏకంగా 5.31% పెరగడం,ఆశ్చర్యం, అంతా అంకెలగారడీతో, వాస్తవాలను మార్చలేరు టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పునః ఆలోచించక పోతే,తగిన మూల్యం చెల్లించక తప్పదు. పదేండ్ల నుంచి బీసీకులాలలో పిల్లలే పుట్టలేదా, లేక వున్న జనాలను సచ్చినట్లు చూపిస్తున్నారా తప్పుల జనాభా సర్వేను రద్దుచేయాలని అన్నారు. గతంలో కెసిఆర్ నిర్వహించిన సర్వేలో 52 శాతం ఉన్నా బీసీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన సర్వే లో 10శాతం తగ్గి 42 శాతం గా చూపడం అర్థం కావడం లేదు ఈ సర్వే అంత తప్పుల తడాకాగా ఉంది. రేవంత్ రెడ్డి బిసి లను అనగాతొకాలని చుస్తే బిసి ల గమ్మునుండే ప్రసక్తే లేదు, ఇప్పుడు చేసిన సర్వలో బీసీ 20 లక్షలు తడం లో కుట్ర ఏమిటో బీసీ లో గమనిస్తున్నారా రామన్ గౌడ్ అన్నారు. నామినేటెడ్ పదవుల విషయంలో కూడా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ విషయంపై బీసీ ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని, దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ,ఎస్టి, బీసీలను రాజకీయంగా అణచివేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## బీజేపీ రాష్ట్ర నాయకులు..ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి,ఫిబ్రవరి 5,నవభూమి :-** ఊర్కొండ మండల కేంద్రంలో ఊర్కొండ గ్రామానికి చెందిన పోలే సుగుణమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించడం జరిగింది. బీజేపీ మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటే అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ " 5000 రూపాయలు ఊర్కొండ బీజేపీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. మరియు పోలే లక్ష్మయ్య 7వ వార్డు సభ్యులు రూ " 2000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మొత్తం రూ "7000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల యువ నాయకులు లక్ష్మణ్ కుమార్ గౌడ్ సందీప్ కుమార్ బండి మల్లేష్ పోలే ఆంజనేయులు(కిట్టు), ఆంజనేయులు రాచకొండ గోపి కుటుంబ సభ్యులు శేఖర్ రాజు తదితరులు ఉన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలపై ఉపాధ్యాయులకు అవగాహన

## మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్



**వీపనగండ్ల, ఫిబ్రవరి 6 నవభూమి** జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, అంగన్వాడి ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం వలన నులిపురుగులను నివారించవచ్చుని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతి గదులలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల విద్యాధికారి నరసింహ, చిన్నంబావి మండల విద్యాధికారి గణేష్, సి ఆర్ పి వెంకటేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి సహకారంతో గోవర్ధనగిరి గ్రామానికి నిధులు మంజూరు

## యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోలమోని దర్గేష్



**వీపనగండ్ల ఫిబ్రవరి 6 నవభూమి** వీపనగండ్ల మండలగోవర్ధనగిరి గ్రామానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించుటకు 15 లక్షల రూపాయలను మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు, సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదంతో, గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని గుర్తించి గ్రామాలను అభివృద్ధిపథం వైపు నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# సంగినేనిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ నాయకుల సహకారంతో షూస్ పంపిణీ

## ఎంఇఓ నరసింహ, ఉపాధ్యాయులు హాజరు



**వీపనగండ్ల ఫిబ్రవరి 6 నవభూమి** వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం జరిగింది, షూస్ పంపిణీకి సహకరించినటువంటి గ్రామ రాజకీయ నాయకులు దాతలు మాజీ సర్పంచ్ రగణమోని మౌలాలి, మాజీ ఎంపిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పల్లా వేణుమాధవ్ రెడ్డి ,మోహన్ కుమార్, తమ గ్రామంలో విద్యార్థులు దుస్తులు ధరించి పాఠశాలకు వెళ్లాలని పాఠశాల ఉపాధ్యాయులకు చెప్పి షూస్ విద్యార్థులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులకు దాతలుగా ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు అదే విధంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం కృష్ణయ్య పాఠశాల ఉపాధ్యాయులు స్వామి, శ్రీనివాసులు ,చెన్నరాముడు, విద్యార్థుల తల్లిదండ్రులు రాముడు, సుధాకర్ గౌడ్, రాజు, శేఖర్, జయరాం ఇంకా మిగతా వారి పిల్లల తల్లి దండ్రులు పాలొగొన్నారు.

# చోరీ గురి అయినా సెల్ ఫోన్లు సిఐఐఆర్ అప్లికేషన్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ

## ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు ఫిబ్రవరి 5 నవభూమి:** పెబ్బేరు పట్టణ కేంద్రాల్లోని చోరీకి గురి అయిన ఫోన్లు పెబ్బేర్ పీఎస్‌లో రికవరీ చెర్లపల్లి గ్రామానికి చెందిన రేవంత్ రెడ్డి, పెంచికలపాడు గ్రామనికి చెందిన వ్యక్తి తమ ఫోన్లను పోగొట్టుకొని పెబ్బేర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆ ఫోనును సిఐఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోను కనిపెట్టి బాధితులకు అప్పగించడం జరిగింది అన్ని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలుప్పుడే బీసీలు గుర్తుకొస్తారా..?

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పించాలి



**పెబ్బేరు ఫిబ్రవరి 05 (నవభూమి):** పెబ్బేరు పట్టణం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లాంటి రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పుడే బీసీలు గుర్తుకొస్తారని లిబహుజన్ సమాజ్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు టి అశోక్ సామ్రాట్ అన్నారు. ఆయా రాజకీయ పార్టీలు బీసీలపై కపట ప్రేమను కురిపిస్తున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. బుధవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో మాట్లాడారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లును ఎందుకు కల్పించడం లేదన్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 50 శాతం ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను కేటాయించిన చరిత్ర కేవలం బహుజన్ సమాజ్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లను కేటాయించకుండగా విస్మరిస్తున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశు ద్ధి లేదన్నారు. అదేవిధంగా కులగణనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలు అవకతవకలుగా ఉన్నాయని అన్నారు. బీసీలకు కులగణనలో జరిగిన తప్పులను సరిదిద్దడానికి స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లను కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు కావాల్సింది స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కాదని.. చట్టసభలలో రిజర్వేషన్లు కావాలని అన్నారు. బీసీ సామాజిక వర్గంపై రాష్ట్ర ప్రభుత్వంకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## వై జానకి జూనియర్ సివిల్ జడ్జి

**వనపర్తి ఫిబ్రవరి 05 నవభూమి :** న్యాయస్థానాలలో కక్షిదారులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి, ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని వనపర్తి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై. జానకీ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలల న్యాయస్థానం బాలల సంక్షేమ సమితి కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కక్షిదారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలు మహిళలు, పిల్లలు, వృద్దులు విపత్తులో ఉన్న బాధితులు మూడు లక్షల రూపాయలు సంవత్సర ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సేవలు అమలవుతున్నాయని వివరించారు. ఉచిత న్యాయ సేవలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ ఆదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్.15100 సంప్రదించాలని ఉచిత న్యాయ సేవలతో కక్షిదారులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రాజేష్, డి. కృష్ణయ్య సఖి కేంద్ర లీగల్ కౌన్సిల్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు, బాలల సంక్షేమ సమితి సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



